**డిటెక్టివ్ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రు. 116/- పొందిన కథ**

# ఎక్స్-రే. 999

## 'జయకిరణ్' గవర-శశిశ్వరరావు

"ఏ(వండోయ్! శేఖరంగారూ! మీరు విజయనగరం ట్రంకాల్ బుక్ చేశారా?! లైన్లో వున్నారట! పిలుస్తున్నారు."

"ఆ(....జస్ట్ మినిట్" లంచ్ టైంలో కేంటీన్ వైపు వెళ్తున్న చంద్రశేఖర్ గబగబా వచ్చి కృష్ణవేణి చేతిలో నుంచి రిసీవర్‌ను అందుకున్నాడు.

"హలో!"

"...."

"ఎవరూ మామయ్యగారేనా!?"

"...."

"నేను శేఖరాన్ని. ఆఫీసు నుంచి మాట్లాడుతున్నాను."

"...."

"ఆ( ఏం లేదు. శ్రీసుధ పెళ్ళికి ఎలాగైనా రావాలనే వుంది. కానీ ఈ నెలలో సెలవుల్ని ఎక్కువగా వాడేశాను. అసలే మా ఆఫీసరుగారు చండశాసనుడు! అంతగా అయితే పెళ్ళిరోజున సెలవిస్తానన్నారు!"

"...."

"అందుకని నేను ముందుగా రావడం కుదరదు!"

"...."

"రేపు ఉదయం ఎనిమిది గంటలకి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో విజయనగరం బస్సు వుంటుంది. అందులో భార్గవిని, బాబుని పంపిస్తున్నాను."

"...."

"ఆ(.... డబ్బు విషయమా!? మీరిచ్చిన వస్తువుల మీద స్టేట్ బ్యాంక్‌లో లోను తీసుకున్నాను. పదిహేను వేలే వచ్చింది!"

"...."

"ఆ(....డబ్బుని కూడా భార్గవిచేతికే ఇచ్చిపంపిస్తున్నాను!"

"...."

"శుభలేఖలు అందరికీ ఇచ్చేసినట్టేనా!? ఆ( అలాగా! ఇంకా ఏం గొడవలు...."

—"త్రీ మినిట్స్ ఓవర్!"

"ఆ(....వుంటాను మామయ్యా! టైం అయిపోయింది. రేపు వుదయం అక్కడి స్టాండుకి బావ్జీని పంపించు!"

"..."

రిసీవర్‌ని పెట్టేశాడు.

కర్చీఫ్‌తో ముఖాన్ని తుడుచుకుని బయటకు వెళ్ళబోతున్న శేఖరం ఠక్కున ఆగిపోయాడు. గదిలో టైపు చేస్తున్న శబ్దం విని వెనక్కి తిరిగి చూశాడు.

కృష్ణవేణి దానిమ్మగింజల లాంటి పలువరుస తళుక్కుమంది. నవ్వుతూ తనవైపే చూస్తోంది.

"ఆ(.... ఎవరికి పెళ్ళి!? కనీసం మాటవరసకైనా మాతో చెప్పలేదు" అంది తీయటి స్వరంతో.

"మా మరదలు శ్రీసుధకి....సడెన్‌గా ముహూర్తాలు ఫిక్స్ చేసేశారు. తిరిగి మూడు నెలలవరకూ మంచి ముహూర్తాలు లేవు కదండి!"

"....మధ్యలో మన ఆఫీసరుగార్ని తిడుతున్నారేఁవిటి!?"

"ఓ.... అదా!" శేఖరం గలగలా నవ్వేస్తూ— "పెళ్ళికి అయిదు రోజులు ముందుగా మా మామయ్యగారు రమ్మన్నారు. నేనీ నెలలో ఎక్కువ సెలవుల్ని వాడెయ్యటం వలన 'ఇక నేను సెలవులివ్వను. పెళ్ళికి వెళ్తే వెళ్ళు.... లేకపోతే మానెయ్' అని ఆఫీసరు చిర్రుబుర్రులాడారని మా మామయ్యకి తెలియజేశాను!"

"అయితే.... పెళ్ళికి వెళ్ళడంలేదా!?" ప్రశ్నార్థకంగా చూసింది కృష్ణవేణి.

"నేను మాత్రం పెళ్ళిరోజున వెళ్తున్నాను. భార్గవిని, బాబుని ముందుగా పంపించేస్తున్నాను"

"అయ్యయ్యో ఒక్కర్తే బాబుతో ఎలా వెళ్తుందండీ!"

"ఏముంది విజయనగరమేగా-మహా అయితే మూడుగంటలు జర్నీ. ఇక్కడ బస్సెక్కి అక్కడ దిగటమే!"

"అలా అయితే ఫర్వాలేదులెండి! కేంటీన్‌కేనా వెళ్తున్నారు.. నేను కూడా వస్తాను-జస్ట్ 'టూ' మినిట్స్ వెయిట్ చెయ్యండి" అంటూ టైపు చేసిన కాగితాల్ని టేబిల్ సొరుగులో సర్దసాగింది.

# స్వపరిచయం



పెంచి పోషించి బియస్సీ వరకూ చదివించిన "అమ్మ", "మామయ్య"లు ఈ లోకంలో లేనందుకు.... ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మరింత బాధ వస్తూ వుంటాను!

'కవిత' అంటే చాలా ఇష్టం!

శ్రీశ్రీ, తిలక్, దాసో, ఠాగూర్‌ల రచనలంటే మరీ ఇష్టం—!

సాహితీ గోష్ఠులలో నన్ను ఉత్సాహపరచే మిత్రులు దాట్లనారాయణమూర్తిరాజు, కోరుకొండ సత్యానంద్, మధు చక్రవర్తి, గుడిమెట్లగోపాలకృష్ణ, లోగిశలక్ష్మీనాయుడు, ఇందూ రమణిలే!

—ఈశ్వర్జీ



అప్పుడప్పుడు కొన్ని కవితలు ఆకాశవాణి (విశాఖపట్నం) ద్వారా ప్రసారమవుతుంటాయి! తీరిక సమయాలలో కథలు వ్రాయడానికి ప్రయత్నిస్తుంటాను.

నన్ను కథలు రాయమని తల్లి పద్మావతి, తండ్రి క్రిష్ణారావ్, శ్రేయోభిలాషులు అంజనీ కుమారి, ధనలక్ష్మిలు ప్రోత్సహిస్తుంటారు.

పూర్తి పేరు : విశ్వంభర జయంతి

కలం పేరు : "జయకిరణ్"

—'జయకిరణ్'

శేఖరం తదేకంగా ఆమెనే చూస్తున్నాడు.

మగాళ్ళు కన్నార్పకుండా చూసే అందం ఆమెది!

కొత్త నలుపుగా దేవాలయాలలో చెక్కిన శిల్పంలా వుంటుంది. మత్తుగా చూసే ఆ కళ్ళ పరిధి నుంచి తప్పించుకునేందుకు ప్రతి మగాడు గిజగిజలాడి చావవలసినదే!

నడుస్తున్నప్పుడు పిరుదులమీద లయబద్ధంగా నాట్యం చేసే వల్లటి త్రాచులా పొడవైన జడ—

సముద్రపు కెరటాల్లా ఎగసిపడే ఎత్తయిన వక్షోజాలు—

శేఖరం చూపులు కృష్ణవేణి శరీరాన్ని మృదువుగా స్పర్శిస్తున్నాయ్!

అతని ఆలోచనలు మాత్రం గతకాలపు జ్ఞాపకాల శిఖరాల్ని అధిరోహించడానికి ప్రయత్నిస్తున్నాయ్!

ఉద్యోగంలో చేరిన మొదటి రోజుల్లో- తనంటే కృష్ణవేణి ప్రత్యేకమైన గౌరవాన్ని కనబరచేది.

అలా పిల్లకాలువలా సాగిన పరిచయం క్రమేపీ ప్రేమనదిగా మారి గలగలగలగలగలా లలలలాలాలా....

మృత్యువుతో సుమారు నాలుగు నెలలుగా హోరాహోరీ పోరాటం సాగించి— చివరకు ఓటమిని అంగీకరించి-తనని దగ్గరకి పిలిచిన 'అమ్మ' కోరిన కోరిక ఆ నదికి ఆనకట్టను వేసింది.

"మీ నాన్న చనిపోయిన తర్వాత మన కుటుంబానికి మామయ్య చేసిన మేలు మరువరానిది. ఎలాగైనా 'భార్గవి' ని పెళ్ళిచేసుకుని ఆ 'రుణం' తీర్చుకో!" అంటూ కన్నీళ్ళతో తన చేతులలోనే తనువులు బాసింది తల్లి.

ఇదే విషయాన్ని కృష్ణవేణితో చెప్పినపుడు ఆమె చూసిన చూపు హృదయాన్ని పిండేసింది.

'ప్రేమ' పేరుతో కృష్ణవేణిని మోసం చేసే వుద్దేశ్యం కాదు తనది! తల్లి చివరి కోరికను తీర్చాలనే బాధ్యత!

ఎందరో ప్రేమికులు వయసు వేడిలో...కోర్కెలను నిద్రపుచ్చడానికి చేసే 'చీకటి తప్పు' లను తను చెయ్యలేదు. కృష్ణవేణి అప్పుడప్పుడు తొందరపడుతున్నా తనే వారించేవాడు!

భార్గవితో పెళ్ళి జరిగినతర్వాత కృష్ణవేణితో పరిచయాన్ని తగ్గించేశాడు. తిరిగి ఆమెలో ఆశల్ని పెంచడం యిష్టం లేకనే!!

తనకిప్పుడు ఒక బాబు..కానీ కృష్ణవేణి యింకా పెళ్ళి చేసుకోలేదు.

"పెళ్ళెప్పుడు చేసుకుంటావ్!!" ఏ ప్రేమికుడూ అడగని ప్రశ్న తను వేశాడు.

కృష్ణవేణి కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగాయి.

తను తప్పుచేసిన వాడిలా తల దించుకున్నాడు.

"శేఖర్! మీ మగాళ్ళు ఏ విషయాన్నైనా ఇట్టే మర్చిపోతారు కానీ ఆడవాళ్ళు అలాకాదు. ఇన్నేళ్ళ మన స్నేహాన్ని మర్చిపోవడం నాకు సాధ్యంకాదు!"

ఆ మాటలు తన గుండెల్లో వేయి శతఘ్నుల మోతలు!

కళ్ళనుండి నీటి బొట్లు తన హృదయాన్ని తూట్లుగా పొడుస్తున్నపుడు వచ్చే రక్తపుధారలు!

తానామెను మోసం చేసాడా ?

తనని అర్థం చేసుకున్నదో లేదో?

"ఊ! పదండి" కృష్ణవేణి పలుకులతో వాస్తవాల అగాధంలోనికి జారిపడ్డాడు.

ఇద్దరూ కలిసి క్యాంటీన్ వైపు దారితీసారు.

* * *

ఇనస్పెక్టర్ జయంత్ బుర్ర ఆలోచనల్తో వేడెక్కిపోతోంది.

ఎదురుగా చంద్రశేఖరం కూర్చునివున్నాడు. అతని మొహం బాగా పీక్కుపోయి వుంది! చెక్కిళ్ళమీద చారలు కట్టిన కన్నీళ్ళు—!

కళ్ళు ఎర్రగా చింతనిప్పుల్లా వున్నాయి—

గది నిండుగా బావురుమంటున్న నిశ్శబ్దం—

అలా ఆ రూపంలో శేఖరాన్ని చూస్తుంటె జయంత్‌కే జాలిగా వుంది.

"శేఖరం మీరింక ఇంటికి వెళ్ళిపోవచ్చును!"

లేచి కుర్చీని వెనక్కి తోసి గది బయటకు వెళ్తూ మరోసారి వెనక్కి తిరిగి జయంత్‌ని చూశాడు.

ఆ కళ్ళల్లో వేడి కన్నీళ్ళు!!

ఆ నీళ్ళల్లో 'భార్గవి' శవమ్మీదపడి బోసినోటితో రామ్మలిస్తున్న 'బాబు' రూపం కన్పిస్తోంది!

—హృదయవిదారకమైన దృశ్యం!

—విధి ఎంతటి విచిత్రమైనది!

నిజంగా దేవుడనే వాడుంటే మంచి చిత్రకారుడై వుండాలి. కొన్ని జీవితాల్ని ఎంతో అందంగా చిత్రీకరిస్తాడు; కొన్నిటిని గజిబిజిగా గీస్తాడు. ఇంకొన్నిటని సుందరంగా తీర్చిదిద్ది మధ్యలో చిరాకుగా కుంచెను విషాదాల రంగుల్లో ముంచి నల్లగా మృత్యు

రేఖల్ని గీస్తాను.

శేఖరం గది బయటనే నిలబడిపోయాడు. అప్పటికే బయట వర్షపు జల్లు పడుతోంది

'ఇంటికి వెళ్ళిమాత్రం తనేం చేస్తాడు ? భార్గవి జ్ఞాపకాల్తో మరికాస్త మతిభ్రమణం కలుగుతుంది.

ఆఫీసునుంచి తనరాకకోసం ఎదురుచూసే. భార్గవి—

తను ఆఫీసుకు వెళ్ళేటప్పుడు టాటా చెప్పే కిషోర్—

అన్నం తింటున్నప్పుడు కొసరి కొసరి తినిపించే భార్గవి—

రాత్రిపడుకునేముందు తను ముద్దుపెట్టుకునే కిషోర్—

ఆ రెండు నేత్రాలు లేకుండా ఈ జీవితరహదారిలో తను ఒంటరిగా ఎలా పయనించగలడు ?

అసలు ఎంతకాలం నడక సాగించగలడు?

అలా జ్ఞప్తికి తెచ్చుకుంటున్న కొద్దీ జీవితమ్మీద అనాసక్తి.

శేఖరం గదిలోకి వెళ్ళి యదాస్థానంలో కూర్చున్నాడు.

"రెండు రోజులుగా నిద్రలేదని మీ కళ్ళు చెప్తున్నాయి. వర్షం తగ్గిన తరువాత ఇంటికి వెళ్ళి నిద్రపొండి!" అన్నాడు జయంత్

"నిద్రా? ఎలా వస్తుందండీ ?" శేఖరం విరక్తిగా నవ్వాడు.

కాలువలో వర్షపునీరు పారుతున్న చప్పుడు విన్పిస్తుంది.

"అందరూ మీలాగే అనుకుంటే ఈ ప్రపంచమే ఆగిపోతుంది. జీవితానికి అర్థం ఉండదు. మీకూ భార్గవికి పెళ్ళి జరిగి మూడు సంవత్సరాలు కావస్తుందన్నారు. చూసారా! ఈమూడేళ్ళలోనూ మీ ఇద్దరి మధ్యన ఎంతటి అనుబంధం ముడిపడుకున్నదో! ఏ బాధలు-బంధాలు లేకుండా పుట్టే మనిషి పోయినప్పుడు కూడా ఆ అనుబంధాలన్ని త్రుంచుకుని— ఈ బాధలకు దూరంగా. ఎవరికీ చెప్పకుండా ఏ సుదూర తీరాలలోనికో వెళ్ళిపోతాడు—" జయంత్ కంఠం వణుకుతూంది. తిరిగి నెమ్మదిగా ప్రారంభించాడు.

"మా ఆఫీసు స్టాఫంతా ఫేమిలీ పిక్‌నిక్‌ను బీచ్ ఒడ్డున ఎరేంజ్ చేసుకున్నాం. అప్పటికి నా పెళ్ళయి ఆరెన్నెల్లయింది! నా భార్య సుజాత సరదాగా టాటా చెప్తూ నీటిలోనికి వెళ్ళింది. ఆ కెరటాలు మా దాంపత్య బంధాన్ని అంత తొందరగా తెంపేస్తాయని కలలో కూడా వూహించలేదు. అప్పట్నుంచి ఇప్పటి వరకూ ఇదిగో ఇలా ఒంటరిగానే కాలాన్ని గడిపివేస్తున్నాను. పలితాన్నాశించకుండా ఇరవై నాల్గుగంటల్నీ ఉద్యోగ నిర్వహణకే వెచ్చిస్తూ నా 'సుజాత' జ్ఞాపకాల నుంచి తాత్కాలికంగా ఉపశమనం పొందుతున్నాను" అతని గొంతు గాద్గదికమైంది.

అతని గుండెలలోని దుఃఖమంతా కన్నీళ్ళ రూపంలో బయటికొస్తూంది!

శేఖరం తలెత్తి ఇన్స్‌పెక్టర్ ముఖంలోనికి చూశాడు.

ఆ గాంభీర్యత వెనుక అంతటి విషాదం ఆ బండ గుండెల మధ్యన అంత బడబాగ్ని దాగివున్నదని అతడు వూహించనేలేదు.



## నాటకరంగం

మాతృభాష మరాఠీ. పుట్టింది నాగపూర్‌లో. హైదరాబాదు వలసవచ్చి ఆంధ్ర నాటక రంగంలో ఉజ్వలమైన నటిగా రూపొందిన శ్రీమతి శకుంతల—ఆధునిక నాటకరంగంలో సాటిలేని మేటి నటి.

1956లో నిరుపేద కుటుంబంలో పుట్టిన శకుంతల ఏడవ తరగతి వరకూ చదువుకుంది. జీవికకై సారథీ స్టూడియోస్‌లో వేషాలకై ప్రయత్నిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ ఛీఫ్ ఇంజనీర్ ఆఫీసులోని ఔత్సాహిక నటుడు శ్రీ జయరామారావు శకుంతలను రంగస్థలానికి పరిచయం చేశారు. ఇది 1972లో "ఎక్కడలేని పకీలు" నాటికద్వారా. శకుంతలకు తెలుగు స్పష్టంగా, స్ఫుటంగా పలకటం నేర్పించింది జయరామారావుగారే! ఆ తర్వాత వేసిన "సమాధిలో బంతిపూలు" నాటికకు నేతృత్వం వహించిన శ్రీ ధనుంజయరావు, రంగస్థలంపై కదిలే తీరు నేర్పించారు. అంతే. ఆ నాటినుంచి శ్రీమతి శకుంతల తారాజువ్వలా వినువీధిలోకి ఎగిరింది. జాజ్వల్యమానంగా వెలుగుతున్నది.

గెద్దనాపల్లి పంతం పద్మనాభ కళా పరిషత్‌లో 'దానిన' నాటకం ద్వారా నాటక పోటీలకు పరిచయమైన శకుంతల, ఇంత వరకూ నూటయనభై సార్లు ఉత్తమ నటిగా బహుమతులందుకుంది. మూడువేలకు పైగా నాటక ప్రదర్శనల్లో పాల్గొని చరిత్ర సృష్టించింది.

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ నాటక పోటీల్లో వరుసగా ఐదుసార్లు అఖిల భారత స్థాయిలో ఉత్తమ నటిగా (1975-రాగరాగిణి. ఢిల్లీ; 1976-తరంగాలు. భోపాల్; 1979 గారడి. ఢిల్లీ; 1981 అహమ్మదాబాద్) బహుమతులందుకుని తెలుగు నాటక రంగ బావుటాను జాతీయస్థాయిలో ఎగురవేసింది.

1982లో సావిత్రి మెమోరియల్ అవార్డు ఆనాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ద్వారా అందుకుంది. 1980లో "కుక్క" చిత్రంలో వేషానికి రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ



శ్రీమతి శకుంతల

నటిగా నంది అవార్డ్ అందుకుంది. మళ్ళీ 1983లో "రంగులకల" చిత్రంలో నటనకు ఉత్తమ సహాయ నటిగా నంది అవార్డ్ అందుకుంది.

గత దశాబ్దపు తెలుగు నాటకరంగ చరిత్రలో శ్రీమతి శకుంతల ప్రధానపాత్ర వహించింది. ఇందుకు, శ్రీమతి శకుంతలకు గల పట్టుదల, అనితర సాధ్యమైన కృషే కారణం. బహుమతులు, ప్రశంసలు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి. ఎలాంటి క్లిష్టమైన పాత్రనైనా అవగతం చేసుకుని సునాయాసంగా నటించగల సమర్థత, మెప్పించగల నేర్పు శకుంతల సొత్తు.

"సంధ్యా-ఛాయ"లో లక్ష్మి పాత్ర శకుంతలను అగ్ర నటిగా చేసింది. మేధావులు, కళాకారులు ఆ పాత్రలో ఆమె చూపిన హావభావాలకు, గుండెను పిండివేసేలా పలికే మాటలకు కరిగిపోయారు. ఎందరో యువకులు గ్రీన్‌రూంలోకి వచ్చి ఆమెను చూసి, మౌనంగా నిశ్శబ్దంగా కన్నీరు కార్చారు. శకుంతలకు నచ్చిన పాత్రలలో అదొకటి. తరంగాలు, మరో భారతం, ఆత్మసాక్షి, నాతిచరామి, పుణ్యస్థలి, గారడి, ఛీఫీ నాటకాలలోని పాత్రలు ఆమెకు నచ్చిన పాత్రలు.

1982 నుంచి ఆంధ్రప్రదేశ్ థియేటర్స్ రిపర్టరీలో సీనియర్ స్టాఫ్ ఆర్టిస్టుగా పని చేస్తున్న శ్రీమతి కడియాల శకుంతల, పద్యాన్ని రాగయుక్తంగా అనకం శ్రీ పంచనాథం దగ్గర నేర్చుకుంది. హిందీ, ఉర్దూ నాటకాలలో నటించిన శకుంతల ఆత్మవిశ్వాసం పుష్కలంగా కల మహిళ. ఆమెను కన్న తల్లిదండ్రులు శ్రీమతి కమలమ్మ శ్రీ బాబూరావులు ధన్యులు. తోడుగా నీడగా నిలిచిన శ్రీ కె. యస్. ఆర్. ప్రసాద్ "కళ్ళు" చిత్రం ద్వారా వెండితెరకు పరిచయం చేసి ఆమెను రంగస్థల-చలనచిత్ర నటిగా "ఉభయ భారతి"ని చేసి కృతార్థుడైనాడు.

శ్రీమతి శకుంతల తెలుగు నాటక రంగాన్ని వీడకుండా చలనచిత్ర పరిశ్రమకు అంకితమవకుండా ఉండాలని కళాభిమానుల ఆకాంక్ష. అదే శకుంతల నిర్ణయం కూడా!

—తారక రామారావు

---

"చూడండి—! మిస్టర్ శేఖరంగారూ! మీరు ఈ జన్మలో ఎవరికీ ఏ పాపం చేసివుండకపోవచ్చును.... కానీ పూర్వజన్మలో ఎవరికో అపకారం తలపెట్టి వుండవచ్చును! అతడే ఈ జన్మలో ఇలా మీ భార్యని హత్యచేసి వుండవచ్చును."

—బయట వర్షం పెద్దదైన చప్పుడు.

శేఖరం ఏమీ మాట్లాడలేదు—!

ఇన్‌స్పెక్టర్ జయంత్ మెదడు ఆలోచనలతో మరిగిపోతూంది. తనకు కండక్టర్ చెప్పిన విషయం పదేపదే గుర్తుకొస్తూంది!

* * *

భార్గవి ఎక్కిన ఆర్టీసీబస్సు విజయనగరం వైపు పరుగులు తీస్తూంది.

బస్సు ఆనందపురం సమీపిస్తుండగా— ఎవరో ఒక వ్యక్తి బస్సు ఆపమన్నట్టుగా చెయ్యి వూపాడు!

డ్రైవర్ బ్రేకుమీద కాలు వేసాడు.

ఆ ఆగంతకుడు గబుక్కున బస్సెక్కి భార్గవి కూర్చున్న సీటు దగ్గరకు వచ్చి "లే భార్గవీ—ఇక్కడే దిగిపో!.....నీ కోసమే ఎదురు చూస్తున్నాను" అన్నాడు.

బస్సు నెమ్మదిగా కదులుతుంది.

"డ్రైవర్‌గారూ కాస్త ఆపండి! మేం దిగిపోతాం" అన్నాడా వ్యక్తి. ఇదంతా చూస్తున్న భార్గవికి అంతా అయోమయంగా వుంది.

"ఇదేమిటండీ—మీ రెవరు!?" అంది భయంగా.

"అయ్యో! నా తలరాత-కట్టుకున్న భర్తని నన్నే ప్రశ్నిస్తున్నావా!" అన్నాడు బాధగా.

"ఇదండీ ఈమె వరుస! పెళ్ళయిన మూడు సంవత్సరాల నుంచీ ఇలాగే నెట్టుకొస్తున్నాను!"

బస్సులో వున్న ప్రయాణీకులందరూ ఆశ్చర్యంగానూ....భయంగానూ చూస్తున్నారు.

"దిగు భార్గవి బస్ లేటవుతుంది. కిషోర్‌ని నాకివ్వు! సూట్‌కేస్ నువ్వు పట్టుకుని దిగు" అంటూ బాబుని భార్గవి చేతుల్లోనుంచి లాక్కుని బస్ దిగిపోయాడు.

విధిలేక భార్గవి కూడా సూట్‌కేస్ పట్టుకుని ప్రయాణీకులందరివైపు నిస్సహాయంగా చూస్తూ— నెమ్మదిగా దిగిపోయింది.

క్రిందకు దిగి - ఆమె పిచ్చిగా కేకలు వేస్తూంది.

"ఈయనెవరో నాకు తెలీదు. ప్లీజ్ నన్ను రక్షించండి!"

అక్కడున్నవారందరూ ప్రేక్షకులుగా మారి ఆ దృశ్యాన్ని మూగగా చూస్తున్నారు.

డ్రైవర్, కండక్టర్లిద్దరూ శ్రోతలుగా ఆ సంభాషణల్ని వినడం మినహా- ఏం చెయ్యాలో తెలియడం లేదు!!

ఒక పక్క ఆందోళన-

మరో పక్క ఆశ్చర్యం—!

ఈ గొడవలో జోక్యం చేసుకుంటే-!! ఆ ఆగంతకుడు ఏ దొంగలముఠా నాయకుడో అయివుంటే ఆ అడవి ప్రాంతంలో తమ ప్రాణానికి భయం కలగవచ్చు! అలా కాకపోయినా భార్యాభర్తలు అయివుంటే.... కుటుంబ తగాదాల్లో కలగజేసుకోవడం సంస్కారం కాదు!

అందుకే అక్కడ అంతమంది వున్నా నిశ్శబ్దం రాజ్యమేలుతోంది.

బస్సు నెమ్మదిగా జీవితం మీద విరక్తి చెందినవాడిలా కదిలింది!

ఆ మరుసటి రోజు శేఖరానికి విజయనగరం నుంచి వాళ్ళ మామయ్య ట్రంకాల్ చేశారు.

"నిన్న బస్ స్టాప్‌కి బాబ్జీని పంపించాను. కానీ అందులో భార్గవి రాలేదు. ఏ కారణం వలన పంపించలేదు?"

ఈ విషయం తెలిసి శేఖరం గాభరా పడిపోయాడు. అతని ముఖంలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తుంది.

ఆ బస్‌లో భార్గవి దిగలేదా!

జరిగిన విషయమంతా ఫోన్‌లో మామయ్యకు తెలియజెప్పి గబగబా పోలీస్ స్టేషన్ వైపు దారితీశాడు.

ఆ రోజు ఈవినింగ్ ఎడిషన్స్‌లో "ఓ అబల హత్య" అన్న హెడ్ లైన్స్ కింద వున్న మేటర్ని చదివి — శేఖరం శిలలా వుండిపోయాడు.

మేటర్ పక్కనే వున్న ఫొటోల్ని చూసి దాదాపు పిచ్చివాడుగా మారిపోయాడు.

అదే సమయంలో అక్కడ పోలీస్ స్టేషన్‌లో పేపర్‌లో పడిన ఫొటోల్ని, శేఖరం ఇచ్చిన ఫొటోల్ని కంపేర్ చేస్తున్నారు.

ఒక శవం మీద చిన్న పిల్లాడు పడి పాలు తాగుతున్న చిత్రం!!

ఆ శవం భార్గవిది-!

ఆ పిల్లవాడు కిషోర్!

శేఖరానికి ప్రపంచమంతా ఒక్కసారిగా కూలిపోతున్నట్టుగా- భూమి రెండు చెక్కలుగా బద్దలై-అందులో తను కూరుకుపోతున్నట్టుగా వుంది.

ఇన్‌స్పెక్టర్ జయంత్ పేపర్ కటింగ్ని-ఫొటోల్ని బీరువాలో పెట్టి లాక్ చేసి 'రాజదూత్'ని స్టార్ట్ చేశాడు.

* * *

కండక్టర్, డ్రైవర్ ఇద్దర్నీ అరెస్ట్ చేసారు.

మాల కట్టినట్టుగా జరిగిన విషయమంతా కండక్టర్ తెలియజేసాడు.

"ఆ వ్యక్తిని మీరు గుర్తుపట్టగలరా!!"

"ఒక్కసారి వాడ్ని చూస్తే మరిచిపోలేమండి! నల్లగా తుమ్మ మొద్దులా వుంటాడు! పొట్టిగా ఆవకాయ జాడిలా వుండి పెద్ద బొజ్జ మాత్రం వుంటుంది. వాడు అలా మధ్యలో బస్సు ఆపినప్పుడే మాకు డౌట్ వచ్చింది! ఆపకపోతే ఎటునుంచి ఏ ప్రమాదం ముంచుకు వస్తుందో అని ఆపవలసివచ్చింది" అన్నాడు డ్రైవర్.

ఇందులో ఏదో 'మెలిక' వుందని భావించి — నిందితుడు


సంకోచం లేకుండా సంప్రదించండి!
సరైన సంబంధాన్ని కుదుర్చుకోండి!!




ఫోన్: 940

కాకతీయ
ఇన్‌ఫర్‌మేషన్ సర్వీస్
రాజేంద్రనగర్, 1వ లైన్, గుడివాడ-521 301



నూతన యవ్వనం పొందండి
సంతానవంతులు కండి!
చర్మవ్యాధులనుండి
విముక్తులు కండి!



దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేకపోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘవ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స!

పోస్టు ద్వారా చికిత్స కలదు.

క్యాంపులు : * ప్రతి ఆదివారం భీమవరం—షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు.
* ప్రతినెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి—హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ స్కిన్ స్పెషలిస్ట్
పార్కు రోడ్, గుడివాడ—521 301
ఫోన్స్ : ఆఫీసు : 522 నివాసం : 540

దొరికేవరకు ఇద్దరినీ జైల్‌లోనే వుంచమన్నాడు జయంత్।

హెడ్‌కానిస్టేబుల్ అప్పలరాజు ఇద్దర్నీ తీసుకుని వెళ్ళిపోయాడు.

అక్కడ ఇంత జరుగుతున్నా-కుర్చీలో కూర్చుని చలనం లేనట్టుగా శూన్యంలోకి దృష్టి నిలిపాడు శేఖరం।

గడ్డం మరింత మందంగా పెరిగిపోయింది. నిద్రకు వెలియైన కళ్ళు మందారాల్లా వున్నాయి. మనిషి చాలా నీరసంగా. నడిస్తే శవం కదిలినట్టుగా వున్నాడు.

భార్య మరణానికి తట్టుకోలేక పోతున్నాడు। అసలే అతనిది సునిశిత తత్వం। ఇలాంటి ఎదురుదెబ్బల్ని ఎలా భరించగలడు మరి!?

జయంత్ శేఖరాన్ని చూసి బాధగా కళ్ళు మూసుకున్నాడు.

"మిస్టర్ శేఖరం, మీరు ఆరోజు మీ మామయ్యగారితో ట్రంకాల్ మాట్లాడినపుడు అక్కడ ఎవరైనా వున్నారా!?"

"ఆఁ కృష్ణవేణి ఒక్కర్తే వుంది" అన్నాడు గతాన్ని గుర్తు చేసుకుంటూ.

"ఎవరా కృష్ణవేణి!?"

పెళ్ళికాక ముందు తనకూ కృష్ణవేణికి గల 'ప్రేమ'ని విపులంగా చెప్పాడు శేఖరం.

"ఓ। ఐసీ।" అంటూ క్షణం ఆలోచనల్లో కొట్టుమిట్టాడాడు జయంత్.

"రేపు మీ మామయ్యగారిని రమ్మని చెప్పండి। బై దిబై మీ మామయ్యగారు ఆరోజు మీతో ట్రంకాల్‌లో మాట్లాడినపుడు అక్కడ ఎవరెవరున్నారో వారిని తీసుకుని రమ్మని చెప్పండి।" అన్నాడు జయంత్.

శేఖరం విశ్రుబ్ధంగా కుర్చీలో నుంచి లేచాడు.

"మీరే ఇలా ప్రవర్తిస్తే ఎలా చెప్పండి। మా డిపార్ట్‌మెంట్‌తో సహకరించవలసిన మీరే ఇలా నిశ్చలంగా వుంటే 'కేసు' మరింత జటిలమైపోతుంది."

శేఖరం అడుగులో అడుగు వేసుకుంటూ బయటకు వెళ్ళిపోయాడు-తనలో తనే విరక్తిగా నవ్వుకుంటూ.

* * * *

టూ టౌన్ పోలీస్ స్టేషన్।

ఇన్‌స్పెక్టర్ జయంత్ ఎదురుగా నాలుగు కుర్చీలున్నాయి. అందులో శేఖరం, వాళ్ళ మామయ్య రామనాథం, కృష్ణవేణి, సత్యమూర్తి కూర్చుని వున్నారు.

సత్యమూర్తి రామనాథంగారి మేనల్లుడు.

ఒక్కొక్కర్నీ పరీక్షగా చూస్తున్నాడు జయంత్।

'సత్యమూర్తి—।

రామనాథంగారు శేఖర్‌తో ఫోన్‌లో మాట్లాడినప్పుడు పక్కనే వున్న వ్యక్తి।

భార్గవిని మొదట సత్యమూర్తికే ఇచ్చి పెళ్ళిచేద్దామనుకున్నారు. కానీ వాడు చెడు సావాసగాళ్ళతో జట్టుకట్టి-జులాయిగా తిరగడం వలన రామనాథంగారే విరమించుకున్నారు. భార్గవికి కూడా సత్యమూర్తి అంటే సదభిప్రాయం లేదు.

మూర్తికి భార్గవి అంటే ఇష్టం—।

భార్గవిని హత్య చేయడానికిగాని, చేయించడానికిగాని మూర్తి మనసు అంగీకరించదు।

కండక్టర్ చెప్పిన పోలికలు అతనిలో లేవు।

అయితే ఈ హత్య ఎవరు చేసారు!!!!!

శేఖరమా !?

మొదట్లో శేఖరానికి భార్గవితో ఇష్టంలేని వివాహమే కావచ్చు-। కృష్ణవేణి మీదనున్న 'ప్రేమ' దాన్ని 'అయిష్టం'గా మార్చింది.

ఒకవేళ అతనే ఈ హత్య చేయించాడా!?-అని అనడానికి వీల్లేదు. ఎందుకంటే ఈ 'హత్య' కోసం అతను ఇలా మూడు సంవత్సరాలు ఎదురు చూడనవసరమేలేదు। పెళ్ళయిన ఆర్నెల్లికే చెయ్యవచ్చును।

అపరాధి ఎవరు!?

'కృష్ణవేణి!?

ఒక ఆడదాన్ని మరో ఆడది హత్య చేయించడమా!?కృష్ణవేణి ఈ హత్య చేయించిందంటే ఎవరూ నమ్మరు.

భార్గవి మెడలో వుండవలసిన మూడు తులాల నెక్లెస్ లేదు. దానికి తోడుగా సూట్‌కేస్‌లో పదిహేను వేలు కూడా లేవు.

'అంటే ఎవరో 'డబ్బు' కోసమే ఈ హత్యచేసి వుండాలి!?

ఒక్కసారిగా జయంత్ బుర్రలో ఏదో ఆలోచన తళుక్కుమంది।

హెడ్‌కానిస్టేబుల్ అప్పలరాజుని పిలిచి డ్రైవర్ని, కండక్టర్ని తీసుకురమ్మన్నాడు.

బయటనున్న జీప్‌ను స్టార్ట్ చేసాడు.

ఆయన చేష్టలు అక్కడున్న నలుగురికి అర్థం కావటం లేదు. జయంత్ జీప్‌ను ఎక్కమన్నట్టుగా వాళ్ళవైపు చూసాడు.

నలుగురూ జీప్ ఎక్కి కూర్చున్నారు. కాసేపు పోయిన తర్వాత డ్రైవర్, కండక్టర్ కూడా వచ్చి కూర్చున్నారు.

పోలీస్ స్టేషన్‌ను వదిలి నెమ్మదిగా కదిలింది జీప్.

ఎక్కడికి వెళ్తున్నారో ఎవరికీ తెలియడంలేదు- ఒక్క జయంత్‌కి తప్ప.

జీప్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ముందు ఆగింది.

అందరూ నెమ్మదిగా జీప్ దిగారు.

"శేఖర్‌గారూ ఆ రోజు మీరు ట్రంకాల్ బుక్ చేశారు కదా। ఆ టికెట్ నంబర్ గుర్తుందా!?" జయంత్ అడిగాడు.


శేఖరం పాకెట్ డైరీ తీసి వెదికాడు.


"ఎక్స్—రే ట్రిపుల్ నైన్ !" అన్నాడు.

ఆ ఆరుగుర్నీ అక్కడే వుండమని చెప్పి ఎక్స్ఛేంజ్‌లోనికి వెళ్ళాడు.

రామనాథంగారికి ఆయోమయంగా వుంది।

ఓ అరగంట పోయిన తర్వాత ఎక్స్ఛేంజ్ నుంచి బయట కొచ్చాడు జయంత్. వెనుకన ఒక మనిషి।






ఆ వ్యక్తిని చూసి కండక్టర్, డ్రైవర్ ఆశ్చర్యపోయారు.

ఆ రోజు భార్గవిని బస్‌లో నుంచి తీసుకువెళ్ళిపోయినది వాడే నన్నట్టుగా జయంత్ వైపు చూశారు.

జయంత్ ముఖం ఎర్రగా వుంది.

కళ్ళు అరుణిమ దాల్చాయి!!

"రామనాథంగారూ వీడేనండీ– మీ అమ్మాయిని హత్య చేసింది!"

శేఖరానికి 'మిస్టరీ' అర్థం కావడంలేదు.

"ఆ రోజు మీరు విజయనగరం ట్రంకాల్ మాట్లాడినప్పుడు ఆ బోర్డ్ మీద కూర్చున్నది ఈయనే! అసిస్టెంట్ ఇంజనీర్ గారిని ఎంక్వయిరీ చేసి తీసుకువచ్చాను."

అప్పుడుజ్ఞప్తికొచ్చింది శేఖరానికి–"త్రీ మినిట్స్ ఓవర్" అంటూ లైన్ మధ్యలోనికొచ్చిన ఆపరేటర్!!

శేఖరం కళ్ళు నిశ్శబ్దంగా వర్షిస్తున్నాయ్!

రామనాథంగారు భార్గవిని గుర్తు చేసుకుని కుమిలి కుమిలి ఏడుస్తున్నారు.

కృష్ణవేణి, సత్యమూర్తుల కళ్ళల్లో నీళ్ళు స్రవిస్తున్నాయి.

"అదిగో అటు చూడండి!" జయంత్ మాట విని అంతా అటువైపు చూశారు.

ఎక్స్ఛేంజ్ గోడమీద ఎర్రటి బోర్డు– దానిమీద తెల్లటి అక్షరాలు.

"A.T O. is a P. R. O."

"—అంటే ఏ టెలిఫోన్ ఆపరేటర్ ఈజ్ ఏ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ - కానీ అందుకు విరుద్ధంగా వ్యవహరించిన ఈ వెధవని ముక్కలు ముక్కలుగా నరికి పోగులు పెట్టాలి...." జయంత్ కంఠంలో కరకుదనం కన్పిస్తుంది!

ఆ టెలిఫోన్ ఆపరేటర్ చేతులకి సంకెళ్ళుబిగుసుకున్నాయి.

జయంత్ జీపను స్టార్ట్ చేశాడు.

## శ్రీవారితో షాపింగ్

అప్పుడే వచ్చిన పూరీ ఎక్స్‌ప్రెస్‌లోంచి సుబ్బారావు తన పటాలంతో దిగేడు. తనతో తెచ్చిన సామానులు పదీ, తనతో వచ్చిన మనుష్యులు ఎనిమిదీ ఉన్నాయో లేదో లెఖ్ఖ చూసుకుని "ఆ! నడవండి" అని అందరికీ తలో లగేజీ ఇచ్చి తనో రెండు సూట్‌కేసులు చేత్తో పుచ్చుకుని స్టేషన్ బయటకి వచ్చేడు.

సుబ్బారావుకి రెండురోజుల క్రితమే పెండ్లి అయింది. పసుపు బట్టలతో కొండకి వస్తాం అని మొక్కుకున్న కారణంగా తల్లి, ఇద్దరు చెల్లెళ్ళూ, తమ్ముడూ, భార్యా, మరదలూ, అత్తగార్లతో తిరుపతికి వచ్చేడు. అక్కడందరిలోకీ పెద్ద మగ దిక్కు తనే కనుక అందులో తన భార్య తనని హీరోగా అనుకోవాలని కొంచెం ఎక్కువగానే హడావిడి చెయ్యసాగేడు.

స్టేషన్ బయటకి వచ్చి "ఇదిగో! అసలే ఇక్కడ అంతా మోసం. మీరు మీ చేతుల్లో సామాన్లు వదిలి దిక్కులు చూడద్దు. అంతా నేను చూపిస్తాను. కానీ, మీరు జాగ్రత్త" అని అందరికీ చెప్పి తన భార్యకేసి చూసి కాలరెగరేసి–

"అబ్బ! అప్పుడే ఎంత ఎండగా వుందో కదా, కాఫీ ఏమైనా కావాలా" అని అడిగేడు.

రాత్రంతా ప్రయాణంవల్ల అలసటగా చెదిరిన జుట్టుతో వున్న రాజేశ్వరి సిగ్గుగా వద్దు అన్నట్లు తల అడ్డంగా వూపింది.



"సర్లెండి ముందు కొండకిపోయి ఆ తరువాత చూద్దాం అన్నీ" అంటూ కొద్దిదూరం వెళ్ళారు. యాపిల్ పండ్ల బండి ఒకటి కనబడింది. వాటి దగ్గరకి వెళ్ళి "ఎంత బాబూ యాపిల్స్ పళ్ళు" అని అడిగేడు.

## మినీకథ

"ఎండు ముక్కాలు రూపాయి" అన్నాడు పళ్ళవాడు.

కాసేపు అటూ ఇటూ తిరగేసి "సరిగ్గా ఇచ్చే ధర చెప్పు" అన్నాడు సుబ్బారావు.

"జతొక టంకాలు ఇవ్వండి."

నర్సీపట్నం నుంచి వచ్చిన సుబ్బారావుకి అర్థం కాలేదు. కానీ అలా తెలిస్తే మోసం చేస్తారని "ఒక కాలూ లేదు, రెండు కాళ్ళూ లేవు. పండు రూపాయి చేసి ఓ పది పళ్ళు ఇయ్యి" అని పండ్లు తీసుకొని వెళ్ళిపోయాడు.

ఆ పండ్ల బండివాడు సుబ్బారావు చేతిలో పెట్టిన పది రూపాయలూ చూసుకుంటూ సంతోషంతో మాట రాక సుబ్బారావు పోయిన దిక్కు చూస్తూ నిలబడిపోయాడు.

కానీ అక్కడ ముక్కాలు రూపాయి అంటే ముప్పావలా అనీ, ఒక టంకాలు అంటే రూపాయి పావలా అని తెలియని సుబ్బారావు మాత్రం "చూశావా" అన్నట్లు భార్యకేసి ఓ చూపు చూసి ధీమాగా ముందుకి నడిచాడు.

—యమ్. లక్ష్మి